# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

ఆదివారం 19 నవంబర్ 2023 | SUNDAY, NOVEMBER 19, 2023 | KHAMMAM | పేజీలు PAGES : 12


## నేడు రామన్న రాక

### భద్రాచలం, ఇల్లెందు, కొత్తగూడెం, అశ్వారావుపేటలో రోడ్ షో



ఖమ్మం, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా ఉదయం 11 గంటలకు భద్రాచలం చేరుకొని అక్కడి రోడ్ షోలో పాల్గొంటారు. ఒంటి గంటకు ఇల్లెందు, మధ్యాహ్నం 2:30 గంటలకు కొత్తగూడెం, సాయంత్రం 4 గంటలకు అశ్వారావుపేటకు చేరుకొని రోడ్ షోలో పాల్గొని ప్రసంగిస్తారు.

వివరాలు 12లో..

# ధరణి ముద్దు భూమాత వద్దే వద్దు!

## సీఎల్పీ నేత 'భట్టి' వ్యాఖ్యలపై భగ్గుమంటున్న రైతాంగం

- పాత పటేల్.. పట్వారీ వ్యవస్థను గుర్తుకు తెచ్చేలా ఆయన ప్రకటనలు
- కాలం చెల్లిన.. లిటిగేషన్ చట్టాలను తిరిగి తెచ్చేందుకు కుటిల యత్నం
- గెట్టు తగాదాలు, దళారుల బెడద, లంచాల పీడనషురూ అవుతాయని రైతుల ఆగ్రహం
- కౌలుదారు కాలమ్ వస్తే రైతుల మధ్య గొడవలు పక్కా.. అని మండిపాటు
- భూములకు భద్రత 'ధరణి' పోర్టల్‌తోనే సాధ్యమని స్పష్టం చేస్తున్న రైతులు

11వ పేజీలో




భూ యజమానులు, రైతులు ఏ చీకు చింత లేకుండా ఉండడం కాంగ్రెస్ పార్టీకి నచ్చడం లేదనుకుంటా. భూముల భద్రత కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నడిపిస్తున్న 'ధరణి' పోర్టల్‌పై ఆ పార్టీ అక్కసు వెళ్లగక్కుతున్నది. కాలగర్భంలో కలిసిపోయిన లిటిగేషన్ చట్టాలను తిరిగి తీసుకొచ్చేందుకు కుటిల యత్నాలు చేస్తున్నది. అందుకు నిదర్శనమే కాంగ్రెస్ పార్టీ శుక్రవారం ప్రకటించిన మ్యానిఫెస్టో. తమ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి స్థానంలో 'భూమాత' పోర్టల్ తీసుకొస్తామని ఆర్భాటంగా ప్రకటించింది. దీనిపై సీఎల్పీ నేత, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టివిక్రమార్క ఓ టీవీ చానెల్ ఇంటర్వ్యూలో 'ధరణి'పై మరింత స్పష్టంగా విషం చిమ్మారు. తమ పోర్టల్‌లో పట్టేదారు, అనుభవదారు, మాన్యందారు వంటి పాతకాలపు కాలమ్స్ తీసుకొస్తామని, రైతులు భూమిని కౌలుకు ఇవ్వాలంటే కౌలురైతుతో ఒప్పంద పత్రం రాయించుకునేలా నిబంధనలు తీసుకువస్తామని స్పష్టం చేశారు. గతంలో ఎవరెవరి పేరు మీద భూములు ఉన్నాయో.. వాటన్నింటినీ తిరిగి వాళ్లకే ఇచ్చేస్తామని ప్రకటించారు. ఈ వ్యాఖ్యలను యావత్ రైతాంగం వ్యతిరేకిస్తున్నది. కాంగ్రెస్ పార్టీ మళ్లీ పటేల్, పట్వారీ వ్యవస్థను తీసుకొచ్చేందుకు, అవినీతి, దళారులు, మధ్యవర్తుల వ్యవస్థకు ఆజ్యం పోస్తున్నదని మండిపడుతున్నది. *- ఖమ్మం, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

## అభివృద్ధి కోసం అహర్నిశలూ శ్రమించా..

- ప్రత్యేక ప్రణాళికతో ఖమ్మం మొత్తాన్ని ఒకే మాదిరిగా తీర్చిదిద్దా..
- అభివృద్ధి కాముకుడిని కాబట్టే కాలుకు బలపం కట్టుకొని తిరిగా..
- కష్టనష్టాల్లో తోడుగా నిలిచిందెవరో ఖమ్మం ప్రజలకు తెలుసు..
- సుఖదుఃఖాల్లో ఏనాడూ లేని తుమ్మలకు ఖమ్మం ఓట్లు కావాలంట..
- నగర రోడ్ షోలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

12వ పేజీలో



ఖమ్మంలో రోడ్‌షో నిర్వహిస్తున్న పువ్వాడ అజయ్‌కుమార్

## వడ్డీలతో రైతుల నడ్డి విరిచిందే కాంగ్రెస్..



మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్, పక్కన ఎంపీ నామా

- రుణమాఫీల పేరిట గతంలోనే మోసం.. ఇప్పుడు మళ్లీ దగా..
- అందుకే కేసీఆర్ రైతుబంధు తెచ్చి కర్షకులను ఆదుకున్నారు..
- అందుకని రైతులంతా బీఆర్ఎస్ ప్రభుత్వానికి తోడుండాలి
- కొణిజర్ల ప్రచారంలో ఎంపీ నామా, బీఆర్ఎస్ అభ్యర్థి మదన్

10వ పేజీలో

# బీఆర్ఎస్‌తోనే బొగ్గుట్ట బాగు

- పట్టుబట్టి ఇల్లెందుకు బస్‌డిపో తీసుకొచ్చా..
- విద్యార్థుల కోసం ఐటీఐ కాలేజీ తెచ్చా..
- ఆధునిక వసతులతో 100 పడకల సీహెచ్‌సీ నిర్మించా..
- తెలంగాణ వచ్చినంకనే సాగునీటి కష్టాలు తీరినయి..
- బయ్యారం ఉక్కు కర్మాగారం కోసం పోరాడుతూనే ఉంటా..
- 'నమస్తే'తో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ

2వ పేజీలో




'సింగరేణి జేకే-5 గని ద్వారా వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తున్నది. పూసపల్లిలో మరో ఓసీ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నది. సర్కార్ గిరిజనులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఇల్లెందులో అధునాతన సౌకర్యాలతో ఆస్పత్రి నిర్మించింది. నేను పట్టుబట్టి ఇల్లెందుకు ఆర్టీసీ బస్‌డిపో తీసుకొచ్చా. బీఆర్ఎస్‌తోనే ఇల్లెందు నియోజకవర్గంలో అభివృద్ధికి కొనసాగింపు ఉంటుంది. ప్రజలు మరోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతా' అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు హరిప్రియానాయక్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తనకే పట్టం కడతారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఆమె 'నమస్తే'తో ముచ్చటిస్తూ పలు విషయాలను వెల్లడించారు.
*- ఖమ్మం, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*